# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 130 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 7 జనవరి 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

### మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా

వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, జనవరి 6 (నమస్తే ఉదయం)

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.






## తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్

### కేసీఆర్ చెప్ప ధూళికి కూడాసరితూగని రేవంత్

### రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్

### సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

జనగామ, జనవరి 6 (నమస్తే ఉదయం)

సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ..మిగతా 2లో

## భవిష్యత్ తరాల కోసం హిల్ట్ పాలసీ

### కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

### మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన

### నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు

### నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం

### పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం

### హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్, జనవరి 6 (నమస్తే ఉదయం)

రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం ..మిగతా 2లో

## స్పెషల్ షోలకు అనుమతివ్వండి

### హైకోర్టులో రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్ర నిర్మాతల పిటిషన్లు

### టికెట్ ధరల పెంపు, ప్రత్యేకషోల అనుమతికి అప్పీలు దాఖలు చేసిన నిర్మాతలు

### టికెట్ ధరలు పెంచకుండా సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, సాహు గారపాటిల పిటిషన్లు



హైదరాబాద్, జనవరి 6 (నమస్తే ఉదయం)

సంక్రాంతి పండుగకు ప్రేక్షకులను అలరించేందుకు పలు తెలుగు సినిమాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా అగ్ర కథానాయకులు ప్రభాస్ ది రాజాసాబ్, మెగాస్టార్ చిరంజీవి మన శంకరవరప్రసాద్‌గారు చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు ..మిగతా 2లో



## టీవీకే విజయ్‌కు సీబీఐ నోటీసులు

### 12న విచారణకు హాజరుకావాలని పిలుపు

### కరూర్ తొక్కిసలాట ఘటనపై విచారణ

### తమిళనాడు రాజకీయాల్లో కలకలం

న్యూఢిల్లీ, జనవరి 6 (నమస్తే ఉదయం)

తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి 'తమిళ వెట్రి కళగం' అధినేత, నటుడు విజయ్‌కు సిబిఐ షాక్ ఇచ్చింది. గత సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. నటుడు విజయ్ సభకు ఆలస్యంగా రావడంతో జనాలు అధికంగా పోగవడంతో తొక్కిసలాట జరిగిందని, సరైన నీటి సదుపాయం లేక చాలా మంది డీహైడ్రేషన్‌కు గురై మరణించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ..మిగతా 2లో

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

### తెలంగాణ ప్రభుత్వం ప్రకటన



హైదరాబాద్, జనవరి 6 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

## మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి

### ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

### పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు

### పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్

### కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?

### రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



2లో..



## సోనియాకు అస్వస్థత

### ఆసుపత్రిలో చేరిన కాంగ్రెస్ అధినేత్రి

### సాధారణ చెకప్ కేనని నేతలు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 6 (నమస్తే ఉదయం)

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అస్వస్థతకు గురైనట్టుగా తెలిసింది. ఆమెను ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం సోనియా గాంధీ పరిస్థితి బాగానే ఉందని, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న కారణంగా ఆమెను ఆస్పత్రిలో చేర్పించాల్సి వచ్చిందని సమాచారం. ప్రస్తుతం సోనియా పరిస్థితి నిలకడగానే ఉందని చెప్పారు. సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో సోనియాగాంధీకి ..మిగతా 2లో

# భవిష్యత్ తరాల కోసం హిల్ట్ పాలసీ

**మొదటి పేజీ తరువాయి...**

యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా



చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు.

చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

## టీవీకే విజయ్‌కు సీబీఐ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**

జనవరి 12వ తేదీన ఢిల్లీలోని తమ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని విజయ్‌కు సిబిఐ సమన్లు జారీ చేసింది. కరూర్ ఘటనపై నటుడు విజయ్‌కి నోటీసులు జారీ కావడం తమిళ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక బృందం పర్యవేక్షిస్తోంది. రిటైర్డ్ జడ్జి అజయ్ రస్తోగి నేతృత్వంలో సీనియర్ ఐపీఎస్ అధికారులు సుమిత్ చరణ్, సోనల్ మిశ్రా ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే కరూర్ ఎస్పీ సహా పలువురు పోలీసు అధికారులను, బాధిత కుటుంబాలను సిబిఐ విచారించింది. సభ నిర్వహణలో పోలీసుల భద్రతా లోపాలు ఉన్నాయా లేదా పార్టీ నిర్వాహకుల ప్రణాళికా లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. గతంలో కరూర్ సంఘటనకు సంబంధించి టీవీకే పార్టీ కార్యనిర్వాహకులు ఎన్. ఆనంద్, అధవ్ అర్జున, సిటిఆర్ నిర్మల్ కుమార్ లను సిబిఐ విచారించగా, తాజాగా విజయ్ ను విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. తన చివరి సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, త్వరలో పూర్తి స్థాయి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్న విజయ్ కి అప్పుడే తలనొప్పులు మొదలయ్యాయని దళపతి ఫ్యాన్స్ అంటున్నారు. కరూర్ తొక్కిసలాట సంఘటనలో ఢిల్లీ, కరూర్ లలో ఏకకాలంలో సిబిఐ దర్యాప్తు జరుగుతోంది.

**దర్యాప్తు నేపథ్యం ఇదీ..?**

తమిళనాడు టీవీకే పార్టీ అధినేత విజయ్ కరూర్ లో నిర్వహించిన ప్రచారంలో గత ఏడాది సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41 మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు చనిపోయారు. ఈ ఘటన అప్పట్లో కలకలం రేపింది. అధికార పార్టీ డీఎంకే పవర్ కట్ చేయడం ద్వారా కార్నర్ మీటింగ్ కు హాజరైన వారి మధ్య తోపులాట జరిగి తొక్కిసలాటకు దారితీసిందని టీవీకే పార్టీ నేతలు, విజయ్ ఆరోపించారు. అయితే మీటింగ్ స్థలంలో కరెంట్ కట్ చేయాలని టీవీకే పార్టీ చెప్పిందని డీఎంకే నుంచి కౌంటర్ రావడం తెలిసిందే. ఈ ప్రమాదం పోలీసుల భద్రత లేకపోవడం వల్ల జరిగిందా లేదా టీవీకే నేతలు కార్యక్రమ నిర్వహణలో లోపం వల్ల తొక్కిసలాట జరిగిందా అని సీబీఐ దర్యాప్తు చేపట్టింది.



## తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్ధాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ్ర÷రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అసవరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## సోనియాకు అస్వస్థత

**మొదటి పేజీ తరువాయి...**

వైద్యం అందిస్తున్నారు. నివేదికల ప్రకారం, సోనియా గాంధీ గత కొద్ది రోజులుగా తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కాలుష్యం కారణంగా అప్పుడప్పుడు చెకప్‌ల కోసం ఆస్పత్రికి వెళ్తుంటారని తెలిసింది. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరినట్లు వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే, ప్రస్తుతం దేశరాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం విపరీతంగా పెరిగింది. ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పుగా మారింది. దీనికి ఓ ప్రమాదకరమైన బ్యాక్టీరియా కూడా వచ్చి చేరిందని జేఎన్‌యూ అధ్యయనం వెల్లడించింది. మందులకు లొంగని బ్యాక్టీరియా ఒకటి గాలిలో ప్రమాదకర స్థాయిలో పెరిగిందని అధ్యయనం తేల్చింది. దీంతో ప్రజలు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే సోషల్ మీడియాలో అనేక మంది ఢిల్లీని వదిలి వెళ్లిపోవాలంటూ పోస్ట్ లు పెడుతున్నారు.

# మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి

**మహబూబ్‌నగర్, జనవరి 6 (నమస్తే ఉదయం)**

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. జూరాల ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళ్లుండవని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. చరిత్రలో కాంగ్రెస్‌కు స్థానమే ఉండదని.. ఎప్పటికైనా చరిత్రలో నిలిచేది కేసీఆరే అని స్పష్టం చేశారు. దొంగ మాటలు, మోసాలతో ప్రజలను ముంచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో 24ను ఒకసారి చదువుకోవాలని సూచించారు. 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టును ఆపడమేంటని ఆయన ప్రశ్నించారు. తట్టెడు మట్టి తీయకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్దాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అనేక కేసులు వేసి ఏపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు సహకరించారని ఆరోపించారు. జూరాల నుంచి పాలమూరుకు నీళ్లు అంటేనే పెద్ద కుట్ర అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. తప్పుల తడకగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇచ్చారని విమర్శించారు. హరీశ్‌రావు పవర్‌ఫుల్ ప్రజెంటేషన్‌తో ఉత్తమ్‌కు పీపీటీతో సమాధానమిచ్చారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. కృష్ణా నది నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేసేందుకే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.అప్పుడైనా.. ఇప్పుడైనా కృష్ణా నీళ్లు పాలమూరుకు రాకుండా చేస్తున్నారని అన్నారు. నిజాం కాలంలోనే కృష్ణా నీటి కోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. తుంగభద్రలో నీటి పంపకాలపై 65 టీఎంసీల కోసం 1944లోనే ఒప్పందాలు జరిగాయని అన్నారు. భీమా ప్రాజెక్టును యాదగిరి జిల్లాలో మొదట ప్రతిపాదించారని, ఆలమట్టిని కూడా నిజాం కాలంలోనే ప్రతిపాదించారని తెలిపారు. పాలమూరుకు 174 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిజాం పలు ప్రాజెక్టులను నిర్మించారని పేర్కొన్నారు. కానీ నిజాం కాలంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులను నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తుచేశారు. అప్పటి నుంచే తెలంగాణకు అన్యాయం చేయడం ప్రారంభమైందని తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర కట్టాల్సిన శ్రీశైలం ప్రాజెక్టును 86 కిలోమీటర్ల కింద కట్టారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర ఆ ప్రాజెక్టు కట్టి ఉంటే గ్రావిటీ ద్వారా పాలమూరుకు నీళ్లు వచ్చేవని పేర్కొన్నారు. జల విద్యుత్ కోసం కట్టిన శ్రీశైలం నుంచి తెలుగుగంగ పేరుతో నీటిని తరలించారని అన్నారు. తెలుగుగంగ ద్వారా కడప, నెల్లూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని పేర్కొన్నారు. కృష్ణా నదిని మొత్తం మలుపుకు పోయేలా పోతిరెడ్డిపాడును చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం దరిదాపుల్లోకి రాకుండా చేసే కుట్ర అప్పుడు జరిగిందని.. ఇప్పుడు కూడా జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ లేవనెత్తిన అంశం అసాధ్యమని తెలిపారు.



## కవిత రాజీనామాకు శాసన మండలి చైర్మన్ ఆమోదం

**హైదరాబాద్, జనవరి 6 (నమస్తే ఉదయం)**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజీనామాకు ఆమోదంలభించింది. తాజాగా కల్వకుంట్ల కవిత రాజీనామాను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదించారు . కవిత రాజీనామా ఆమోదంపై లెజిస్లేటివ్ సెక్రటరీ నోటిఫికేషన్ జారీ చేశారు . కాగా .. గతేడాది సెప్టెంబర్ 3న తన ఎమ్మెల్సీ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే .కాగా.. నిజామాబాద్ స్థానిక సంస్థల స్థానం నుంచి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితఎమ్మెల్సీగాఎన్నికయ్యారు. 2021లో నిజామాబాద్ స్థానం నుంచి శాసన మండలి సభ్యులుగా విజయంసాధించారు. కాగా..బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి సెప్టెంబర్ 3న రాజీనామా చేశారు. అంతేకాకుండా సోమవారం తన రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తిశాసనమండలిఛైర్మన్కువిజ్ఞప్తిచేశారు. దీంతో మండలి ఛైర్మన్ తాజాగా కవితి రాజీనామాను ఆమోదించారు.

# స్పెషల్ షోలకు అనుమతివ్వండి

**మొదటి పేజీ తరువాయి...**

పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేసిన నిర్మాతలు : తాజాగా రాజాసాబ్, మన శంకరవరప్రసాద్ గారు చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వాలని అప్పీలు దాఖలు చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వప్రసాద్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి టికెట్ ధరలు పెంచకుండా సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. గతంలో సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని అప్పీలులో నిర్మాతలు పేర్కొన్నారు.

హోం శాఖ కార్యదర్శికి సూచించండి : టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దీనికోసం హోంశాఖ కార్యదర్శి సీవీ ఆనంద్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు చిత్ర నిర్మాతలు వెల్లడించారు. తమ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని వారు న్యాయస్థానాన్ని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. న్యాయవాదుల విజ్ఞప్తిని హైకోర్టు నిరాకరించింది. చిత్రనిర్మాతల పిటిషన్లపై రేపు మంగళవారం విచారణ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

సింగిల్ స్క్రీన్స్‌లో ప్రీమియర్‌కు రూ.800 : జనవరి 9న ది రాజాసాబ్ సినిమా విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి ప్రత్యేకంగా ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (ట్యాక్స్‌లతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (ట్యాక్స్‌లతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి) 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి) మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 మేర పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణను మంగళవారం చేపడతామని న్యాయస్థానం తెలిపింది. తదుపరి కోర్టు ఇచ్చే ఆదేశాలను అనుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

**సంక్రాంతి 2026 విడుదలయ్యే సినిమాల జాబితా :**

ది రాజా సాబ్ : పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్-కామెడీ ఫాంటసీ చిత్రం జనవరి 9న విడుదల కానుంది.

మన శంకర వరప్రసాద్ గారు : మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్లో వస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

భర్త మహాశయులకు విజ్ఞప్తి : మాస్ మహారాజ రవితేజ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 13న విడుదల కాబోతోంది.

అనగనగ ఒక రాజు : జాతిరత్నాలు నవీన్ పోలిశెట్టి నటించిన ఈ కామెడీ థ్రిల్లర్ జనవరి 14న విడుదలవుతుంది. మీనాక్షి చౌదరీ ఈ చిత్రంలో కథానాయిక.

# బీరు బాటిళ్లు, ద్విచక్ర వాహనాల యువతే కారణంగా దారి మూసివేశాం: నార్మ్

**డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్**




రాజేంద్రనగర్,జనవరి06(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ నార్మ్ లో అప్రకటిత రహదారి మూసివేతకు కారణం బీరు బాటిళ్లు,ద్విచక్రవాహనాలపై వస్తున్న యువతే కారణమని జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ తేల్చారు.లోపాలను సరిదిద్దాల్సిన అధికారులు అప్రకటితంగా రహదారి మూసి వేత ఎంత వరకు సరైనది కాదని,స్థానికంగా ఉండే మీడియా ప్రతినిధులను కూడా లోపలి రహదారి గుండా అనుమతించడం లేదని ప్రశ్నించగా ఆయన వదిలే ప్రసక్తేలేదన్నారు. ఆ పక్కదారి గుండా పోవాలని బహిరంగంగా చెప్పారు. అంతేందుకు రాష్ట్ర పోలీస్ శాఖకు చెందిన డిప్యూటీ కమీషనర్ వాహనాన్ని కూడా సోమవారం రాత్రి అటుగా అనుమతించకపోవడం వెనుక అనేక అనుమానాలకు తావిస్తున్నాయి.దీంతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పేరుతో నిజంగా రాజేంద్రనగర్ ప్రాంతాన్ని గడీలలో బంధించే ప్రక్రియ ప్రారంభం అయిందని స్పష్టమవుతుంది.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు శాఖకు చెందిన వాహణాలను అనుమతింకపోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర డిజిపితో పాటు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇక అసలు విషయానికి వస్తే ఇటీవల ఓ సైటీస్ట్ నార్మ్ గెస్ట్ వద్ద తాగిన మైకంలో హంగామ సృష్టించారని దాంతో పాటు నార్మ్ పరిసరాలలో కొన్ని బీరు బాటిళ్లు కనిపించడంతో నాటు బైకుల పై యువకులు హస్టళ్లు, గెస్ట్ హౌస్ ప్రాంతాల్లో తిరుగుతుండడాన్ని గమనించిన డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటూ,స్వయంగా రాత్రిళ్లు ప్రస్తుతం అప్రకటిత మూసివేసిన గేట్ల వద్ద కూర్చొని స్వీయ పరిశీలనతో కూడిన పర్యవేక్షణ చేస్తున్నట్లుగా సమాచారం.పాపం భద్రత సిబ్బంది ఏం చేస్తారు డైరెక్టర్ ఆదేశాలతో పాటు స్వీయ పరిశీలనతో కూడిన పర్యవేక్షణతో వారు విధులు నిర్వహించడానికి ఒనికిపోతున్నారని తెలుస్తుంది. 1976రాజేంద్రనగర్ లోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం భూముల్లో కేంద్ర ప్రభుత్వం జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థను ఏర్పాటు చేసింది.ఇది మన భారత దేశానికి అవసరమైన సంస్థ కావడం మన ప్రాంతంలో ఉండడాన్ని స్థానికులు గర్వంగా భావిస్తుంటారు.లోపాలను సరిదిద్దుతూ విద్యార్థినీ,విద్యార్థుల కోసం భద్రత చర్యలు పెంచాల్సిన అధికారులు ఏకంగా గేట్లు మూసి వేసేయడం అర్థం కావడం లేదు.ఇక్కడేమైన నిషేధిత కార్యకళాపాలు జరిగాయా.?లేక సంస్థ భద్రత కోసమే గేట్లు మూసి వేసి ఉంటే అది వర్కింగ్ సమయాల్లో కూడా అమలులోకి తీసురావాల్సినంత అత్యవసర పరిస్థితులు ఏమైనా ఏర్పడ్డాయా అన్న కోణం గోచరిస్తుంది.గేట్ల మూసి వేతకు,గెస్ట్ హౌస్, విద్యార్థుల హస్టళ్లకు సంబంధం లేదని చెప్పాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నార్మ్ లోకి ప్రవేశించే ప్రధాన గేటు పరిపాలన భవనం సమీపం మీదుగా వెలుతుంది.గేటు వద్ద,పరిపాలన భవనం, ఆ పాయింట్లో భద్రత సిబ్బంది ఎప్పుడు అలర్ట్ గానే ఉంటారు.ఇక అక్కడి నుంచి హస్టల్ వైపు,గెస్ట్ హౌస్ వైపు అకతాయిలు వెళ్లే అవకాశం సాధ్యమైనంత వరకు లేదనే చెప్పాలి.అలాగే నార్మ్ పరిపాలన భవన సమీపంలోని సెక్యూరిటీ పాయింట్ నుంచి నేరుగా వెళ్లి కూడి వైపు మళ్లుతూ కొద్ది దూరంలో ఎడమ వైపు తిరిగే ఈ ప్రధాన రహదారికి రెండవ గేటు ఎన్ఐఆర్,రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయానికి అనుకుని ప్రహరీ ప్రక్కనే ఉంటుంది.ఇక ఎక్కడి నుంచి అసాంఘిక శక్తులు,అకతాయిలు ప్రవేశించడానికి వీలు లేదనేది ఇక్కడ చెప్పకనే అర్థమవుతుంది.అధికారులు గుర్తించిన,జరిగిన సంఘటన నేపథ్యంలో కొంత భద్రత సిబ్బంది లేదా, చర్యలను పెంచితే సరిపోతుంది.అలాంటి చర్యలు తీసుకోని అధికారులు గడీలో రాజేంద్రనగర్ ప్రాంతాన్ని బంధిస్తామంటే ఏలా అని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



సర్పంచ్ శేఖర్ యాదవ్ ను సన్మానిస్తున్న కోరని బాలరాజు

## నర్క్యాడ గ్రామ సర్పంచ్ శేఖర్ యాదవును సన్మానించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరని బాల్ రాజ్

రాజేంద్రనగర్,జనవరి06(ప్రభాత ఉదయం) నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరని బాల్ రాజ్ ఆకాంక్షించారు.నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ మండలం నాడికూడ గ్రామ నూతన సర్పంచ్ శేఖర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.అనంతరం పాలమాకుల సర్పంచ్ కోటేశ్వరావును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కే.సదానందం,కే.యాదయ్య,కే.బాబు,డి.వెంకటేష్,బాబు,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తోకల శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ వాట్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి

రాజేంద్రనగర్,జనవరి06(ప్రభాత ఉదయం)నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ రెడ్డి తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మజార్,సీహెచ్ ప్రభుదాస్, మహమ్మద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణకు ఈనెల 9 వరకు దరఖాస్తుల స్వీకరణ

**రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్**

**మున్సిపల్ ఎన్నికల కు సిద్ధం అవుతున్న ఎన్నికల కమిషన్**



రాజేంద్రనగర్, జనవరి06(ప్రభాత )మున్సిపా లిటీల వార్డుల వారీగా ఓటర్ల జాబితా సవరణకు ఈనెల 9వ తేదీ వరకు అవకాశం ఉందని,ఈ మేరకు దరఖాస్తులు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల వార్డుల వారిగా ఓటర్ల జాబితా సవరణ కోసం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా అన్ని రాజకీయ పార్టీల సమావేశంలో బిజెపి తరపున నారగూడెం మల్లారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్,నారాయణ యాదవ్,పొన్నమోని మల్లేష్ యాదవ్,లక్ష్మీపతి,లు పాల్గొని వారి అభ్యంతరాలను వివరించారు.ప్రధానంగా రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల,శంకర్ పల్లి,మొయినాబాద్, షాద్నగర్,ఇబ్రహీంపట్నం,ఆమన్ గల్ మున్సిపాలిటీల అభ్యంతరాల గడువు ఉండనుందన్నారు.మున్సిపల్ వార్డుల వారీగా ఓటర్ల జాబితాలో పేర్లు తప్పుగా ఉన్నా,ఒక వార్డులోని ఓటర్లు వేరే వార్డులో ఉన్నా,ఇతర మార్పులు ఉన్నా జనవరి 9వ తేదీ లోపు అభ్యంతరాలను సమర్పించాలన్నారు. సంబంధిత మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఈ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.వార్డుల విభజన,ఓటర్ల జాబితాలో గందరగోళం లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందన్నారు.అన్ని మున్సిపాలిటీల అధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు అందరూ దీనిపై దృష్టి పెట్టి అభ్యంతరాలను దరఖాస్తు చేసుకోవాల్సింది కోరారు

## దర్గా ఖలీజాన్‌లో ఓ యువకుడు ఆత్మహత్య



బుద్వేల్, జనవరి 6 (నమస్తే ఉదయం) : మద్యం సేవించడం మానడానికి డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మంగళవారం బాత్రూమ్ లో టవల్ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్గా ఖలీజాన్ లో జరిగింది. వివరాలు పోలీసుల కథనం ప్రకారం... భద్రాది కొత్తగూడెం జిల్లా బురుగుంపాడు మండలం, సారపాక గ్రామానికి చెందిన లక్ష్మయ్య కుమారుడు నారపట్ల శ్రీను (32) మద్యం కు బానిసయ్యాడు. అతన్ని మద్యం మాన్పించడానికి దర్గాఖలీజ్ ఖాన్ లోని డీ అడిక్షన్ కేంద్రానికి మూడు రోజుల క్రితం తీసుకువచ్చారు. చికిత్స పొందుతున్న శ్రీను మం గళవారం మద్యాహ్నం బాత్రూమ్ లోకి వెళ్లి టవల్ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీను తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





ఉప్పర్ పల్లిలో గల రాజేంద్రనగర్ కోర్టులో మంగళవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా 10వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్ జడ్జి కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా సంతోషంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

- బుద్వేల్, నమస్తే ఉదయం

## మైనార్టీల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య**



రాజేంద్రనగర్,జనవరి06(ప్రభాత ఉదయం)ప్రతి ఒక్క మైనార్టీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సర్కిల్ పరిధిలోని ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వం శుభవార్త తెలిపిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిర మైనారిటీ మహిళ యోజన,రేవంత్ అన్నా కా సహారా మిస్కినోకె లియే పథకాలలో భాగంగా ఈనెల 5 నుంచి ఈ నెల10 వ తేదీ వరకు రెండవ విడతగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు.కావున అత్తాపూర్ పరిధిలోని మైనారిటీలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ మేరకు tgobmms.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.




అవగాహన సదస్సులో పాల్గొన్న జర్నలిస్టులతో ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి నరేంద్ర కుమార్

## వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ- రామ్ జీ) చట్టంపై అవగాహన

బుద్వేల్, జనవరి 6 (నమస్తే ఉదయం) : వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గర్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ - రామ్ జీ) బిల్లు 2025 పట్ల ప్రెస్ ఇన్ఫరేషన్ బ్యూరో (పీఐబీ) ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ లోని నేషనల్ అకడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో జర్నలిస్టులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 2005లో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 2025 డిసెం బరులో వీబీ రామ్ జీ బిల్లును తీసుకువచ్చి పార్లమెంటు లో ఆమోదించడం జరిగిందన్నారు. గతంలో ఈ పథకం ద్వారా 100 రోజుల పాటు ఉపాధి హామీ లభించేందన్నారు. ప్రస్తుత పథకం ద్వారా పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. వ్యవసాయ కార్మికుల డిమాండ్ ను తగ్గించడానికి 125 రోజుల పని దినాల మధ్య ఎప్పుడైన 60 రోజులు సెలవు ప్రకటించే అవకాశం ఉంటుందన్నారు. నూతన చట్టం ద్వారా సకాలంలో వేతనాలను అందచేయడానికి కృ షి జరుగుతుందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగడానికి ఈ పథకం ఎంతగానో ఉ పయోగపడుతుందన్నారు. దేశంలో ఉన్న ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ పేదలకు జీవనోపాధులు కల్పించడానికి ఉద్దేశించిన ఈ పథకం లో నూతన చట్టం వల్ల గ్రామాలలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు నిర్మించుకోవడానికి, అవి పటిష్టం గా ఉ ండటానికి చొరవ తీసుకుంటారన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 90లక్షల మహిళా సంఘాలలో ఉన్న పది కోట్ల మంది మహిళలకు ఈ చట్టం ద్వారా మేలు చేసే ఆలోచనలు ఉ న్నాయన్నారు. కార్యక్రమంలో నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ క్రిష్ణకాంత్, ఎన్ఐర్డీపీఆర్ ప్రొఫెసర్ జ్యోతీస్ సత్యపాలన్, పీఐబీ కి చెందిన గాయత్రీ, నార్మ్ ప్రజా సంబంధాల అధికారిణి గుత్తికొండ అనీజ తో పాటు వివిధ పత్రికలు, మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు



సమావేశంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ నాయకులు




రాజేంద్రనగర్ ను హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో కలపొద్దని వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## రాజేంద్రనగర్ జోన్‌ను హైదరాబాద్‌లో కలుపొద్దు..

**సైబరాబాద్‌లో కలపాలి.. బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**

రాజేంద్రనగర్,జనవరి06(ప్రభాత ఉదయం)రాజేంద్రనగర్ జోన్ ని హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనం చేయకూడదని బీఆర్ఎస్ పార్టీ తరఫున డివిజన్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ జోన్ ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పోరెడ్డి ధర్మారెడ్డి వివరించారు.ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై మండిపడ్డారు.హైదరాబాద్ కార్పొరేషన్ లో కల్పితే నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.రాజేంద్రనగర్ జోన్ ను కలపాలనుకుంటే సైబరాబాద్ కార్పొరేషన్ లో కలపాలని తాము డిమాండ్ చేస్తూ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ మేరకు ఎంత వరకైనా పోరాడుతామని,తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాడుతామని అన్నారు.తమ డిమాండ్లను పరిష్కరించకపోతే రోడ్డుమీద వంట,వార్పు, నిరాహాదీక్షలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ వెంకటేష్,ముక్రం ఖాన్,జహీరుద్దీన్,గుమ్మడి కుమార్,చిరంజీవి,సూర్యం,రఘు యాదవ్,రావుల జంగయ్య,నవీన్ కుమార్,హైమద్ పటేల్,దుర్గేష్,రాజేష్ యాదవ్,రాముయాదవ్,ముకేశ్,ఉదయ్ కుమార్ రెడ్డి,రాజుగౌడ్,బాలరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సంగాల గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి 6(నమస్తే ఉదయం) గద్వాల మండలం సంగాల గ్రామాన్ని మంగళవారం ఎంపిడిఓ డాక్టర్ శైలజ సందర్శించారు. గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీలు నిర్వహించి పలు రికార్డులు పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల యొక్క హాజరుశాతం, ఉపాధ్యాయుల యొక్క వివరాలు, తరగతి పిల్లలతో కాసేపు మాట్లాడటం జరిగింది., విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, బోజనం అందించాలని సూచించారు. అనంతరం గ్రామ సచివాలయం, నర్సరీ కేంద్రాలను తనిఖీ చేశారు.అబశ్రీశ్రీ ఈ సందర్బంగా ఎంపీడిఓ మాట్లాడుతూ...అబశ్రీశ్రీప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీటి సౌకర్యం మెరుగ్గా కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షమ పథకాలను అర్హులందరికి అందించడంలో ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఆమె వెంటా సర్పంచ్ రాజశేఖర్, వార్డుమెంబర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిసి సంఘం నాయకులు

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహా బీసీల కూడా బీసీ భద్రత చట్టం తేవాలి

## బీసీ సంక్షమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 06(నమస్తే ఉదయం)బీసీ సంక్షమ సంఘంఆధ్వర్యంలోమంగళవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా బీసీ సంక్షమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలో బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని , అదేవిధంగా చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగా బీసీల కూడా బీసీ భద్రత చట్టం తేవాలని, అర్హులైన బీసీల అందరికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని , బీసీలు 78 సంవత్సరాల నుండి విద్య, వైద్య, ఉపాధి, రాజకీయంగా సామాజికంగా చాలా వెనుకబడ్డారు నష్టపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు , అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద అశోక్, నరేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు



# కూకట్ పల్లి బస్ డిపోలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

## డ్రైవర్లు తమ విధులను ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా డ్రైవింగ్ చేయాలి

కూకట్ పల్లి, జనవరి 6 (నమస్తే ఉదయం)జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం కూకట్ పల్లి డిపో ను కూకట్ పల్లి డీసీపీ వీరన్న , బాలానగర్ ఏసీపీ గిరి ప్రసాద్ సందర్శించి డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ ను ఉద్దేశించి భద్రతా పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. డ్రైవర్లు తమ విధుల పట్ల శ్రద్ధతో, ఆరోగ్యకరంగా ఉంటూ ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ ఎండ్ డ్రైవింగ్ దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డిపో మేనేజర్ డి హరి మాట్లాడుతూ కూకట్ పల్లి డిపో ను గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రమాదాల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రమాదాల సంఖ్య జీరో కావాలని సూచించారు. డీసీపీ వీరన్న భద్రతా సూక్తి ప్రతిజ్ఞను డిపో ఉద్యోగులతో చేపించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీలత, మెకానికల్ ఇంజనీరింగ్ బాలరాజ్, వెల్ఫేర్ కమిటీ మెంబర్లు లక్ష్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపిన కలెక్టర్

# లింకా బుక్ రికార్డు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ పాషా, అడిషనల్ కలెక్టర్లు

## జనగామ జిల్లాకి జాతీయ స్థాయిలో పేరుతెచ్చిన మాస్టర్ అబ్బాస్ కి ప్రముఖుల శుభాకాంక్షలు..

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 06(నమస్తే ఉదయం): జనగామ జిల్లాలో అబ్బాస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు హైదరాబాద్ సరూర్ నగర ఇండోర్ స్టేడియంలో జరిగిన లింకా బుక్ రికార్డులో ప్రదర్శన ఇచ్చి జనగామ జిల్లా నుండి 20 మంది లింకా బుక్ రికార్డు సాధించడం గొప్ప విషయం అని మంగళవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు, మాస్టర్ అబ్బాస్ కి, ప్రపంచ రికార్డు సాధించిన బానోత్ రుద్ర, అనూష లకు రిజ్వాన్ పాషా ఐఏఎస్ అభినందనలు తెలిపారు. వీరితో పాటు జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్ ఐఏఎస్, బెన్షాలోమ్ ఐఏఎస్ లు విద్యార్థులకు మెడల్స్ వేసి, సర్టిఫైట్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు, ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీహరి , పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..




# వెనెజువేలా దేశ అధ్యక్షుడిని అమెరికా సామ్రాజ్యవాద దేశం బందించడం బరితెగింపే

## కృడా అయిల్ దోచుకోవడం కోసమే

## వెనెజువేలా నీకోలాస్ మధురో దంపతుల కిడ్నాప్

## సీపీఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

కూకట్ పల్లి, జనవరి 6 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి లో వెనెజువేలా దేశానికి మద్దత్తు గా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఒక దేశం మీద మరో దేశ ఆధిపత్యం చెయ్యడం కోసమే అని వేనెజువేలా అధ్యక్షలు నీకోలాస్ మధురో ని కిడ్నాప్ చేసి బందించారు అని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద దేశం బలితెగింపు కీ పాల్పాడుతూ అడ్డు ఆదుపు లేకుండా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వేనెజువేలా దేశంలో అత్యధికంగా ఆయిల్ ఉత్పత్తి అవుతుందని ప్రపంచ దేశాలు అన్నిటికి తెలిసిందే ఆ ఆయిల్ ని దోచుకోవడం కోసమే వెనెజువేలా దేశం పై దాడి చేసి 40 మందిని హతమార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరిన్ని దేశాలకు కూడా ఇదే ఖర్చు పడుతుందని హెచ్చరిస్తుంటే దేశాల మధ్య యుద్ధాలు తీసుకురావడానికి అమెరికా చూస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. అప్రజాస్వామికంగా వెనజువేల అధ్యక్షలు నికోలాస్ మధుర దంపతులను కిడ్నాప్ చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని ప్రపంచ దేశాల మద్దతు వెనిజువేలా దేశానికి మేమున్నామని మద్దతిస్తున్నారు. మా దేశ ప్రధాని మౌనంగా ఉండడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల పేరుతో భారతదేశాన్ని కూడా పదేపదే కవింపు చర్యలు చేస్తుంది. వెనుజువేల దేశానికి మద్దతుగా మన ప్రధాని నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి.రాములు, చిన్నయ్య, సోమయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

## 2 లక్షల,78వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ని అందజేసిన బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 6 (నమస్తే ఉదయం) ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షలు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోగల పలు డివిజన్లో అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న నిరుపేదలు ఆర్థిక స్థోమత లేక కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షలు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా 2 లక్షల 78వేల వేల రూపాయలు మంజూరయ్యాయి. కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ కి చెందిన యు.సాయమ్మ తండ్రి ఉప్పరి పోశెట్టి కి 60వేల రూపాయలు, ఈశ్వరమ్మ భూపతి భర్త భూపతి బాలకృష్ణయ్య కి 60వేల అల్లాపూర్ డివిజన్ కి చెందిన అనంత్ రెడ్డి తండ్రి రామిరెడ్డి కి 60వేల, మూసాపేట్ డివిజన్ కి చెందిన మీడియా మిత్రురాలు సుజాత తండ్రి వెంకటేశ్వర్ కి 38వేల, ఫతేనగర్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ యూసఫ్ ఉద్దీన్ తండ్రి అబ్బాస్ బీ 60వేల రూపాయల చెక్కులు మంజూరైనది. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మంగళవారం రోజున కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విటల్ రెడ్డి, వరాహల స్వామి, నరసింహ యాదవ్, తిరుపతయ్య, సోను, అస్లాం, రాజేందర్, మస్తాన్ రెడ్డి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# చైనా మాంజాలు అమ్మితే కఠిన చర్యలు

## బొల్లారం ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి

పటాన్ చెరు, జనవరి 6 (నమస్తే ఉదయం): నిషేధిత చైనా మాంజాలు ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని బొల్లారం ఇన్స్పెక్టర్ ఎం రవీందర్ రెడ్డి అన్నారు. చైనా మాంజాల వలన ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగాయని, వాటి అమ్మకాలపై ప్రభుత్వం నిషేదం విధించిందని ఆయన చెప్పారు. నిషేధిత చైనా మాంజాలు అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసామని, అయినప్పటికీ ఎవరైనా చైనా మాంజాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి హెచ్చరించారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**కూకట్ పల్లి, జనవరి 6 (నమస్తే ఉదయం) నూతన సంవత్సరం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్లను కార్యకర్తలతో పాటు ఓం శాంతి సభ్యులకు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షంచారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షమమే లక్ష్యంగా బిజెపి నిరంతరం పని చేస్తోందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలం అని, వారి అంకితభావం వల్లే ప్రజల మధ్య బిజెపి మరింత బలపడుతోందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేసే దిశగా సమిష్టిగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.**



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733